**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 64 | volume: 1, Issue: 64 | మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


# ఆటపాటలతో మహిళల సద్దుల బతుకమ్మ సందడి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటపాటలతో మహిళల సద్దుల బతుకమ్మ సందడి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న బతుకమ్మ పండుగ, తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుగుతుంది. ఈ పండుగకు చివరి రోజు జరిగేది సద్దుల బతుకమ్మ. ఈ రోజున మహిళలు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో వివిధ రకాల సద్దులు వండి బతుకమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. మినుములు, నువ్వులు, వంకాయ, ఆకుకూరలు, కొబ్బరి, బెల్లం, పప్పులు వంటి పదార్థాలతో చేసిన సద్దులు ప్రత్యేకతను సంతరించుకుంటాయి. సాయంత్రం వేళ సద్దులతో అలంకరించిన బతుకమ్మను గ్రామాలు, పట్టణాల్లోని చెరువులు, వాగులు, బావులు వద్ద ఘనంగా నిమజ్జనం చేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలిసి వంటలు పంచుకుని తిన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ కేవలం ఆరాధన మాత్రమే కాకుండా సమాజంలో ఐక్యత, ఆనందం, స్నేహం, ఆప్యాయతలకు ప్రతీకగా నిలుస్తుంది. తెలంగాణలోని ఊరు ఊరు, వాడవాడలా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు కన్నుల విందులను చేశాయి. మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలను ఒకచోట పెట్టి బతుకమ్మ ఆడి పాడారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. నిమర్జనం అనంతరం ఇస్తినమ్మ వాయనయం, పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ మహిళలు వాయనాలు ఇచ్చి పుచున్నారు.

# తెలంగాణలో మోగిన స్థానిక ఎన్నికల నగారా

- అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం...
- మొత్తం ఐదు దశల్లో ఎన్నికల పోలింగ్ నిర్వహణ...
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు...
- మూడు విడతల్లో సర్పంచ్ స్థానాలకు పోలింగ్...
- రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్...




తెలంగాణలో పల్లె పోరుకు రంగం సిద్ధమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎన్ఈసీ) ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని స్పష్టం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాణి కుముదిని ఎన్నికల వివరాలను వెల్లడించారు. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహిస్తామని, అక్టోబర్ 23న తొలి విడత, అక్టోబర్ 27న రెండో విడత పోలింగ్ ఉంటుందని వివరించారు. సర్పంచ్ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. తొలి విడత సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 17న నోటిఫికేషన్ విడుదల చేసి, అక్టోబర్ 31న పోలింగ్ జరుపుతామన్నారు. రెండో విడతకు అక్టోబర్ 21 నుంచి నామినేషన్లు స్వీకరించి, నవంబర్ 4న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఇక మూడో విడతకు అక్టోబర్ 25న నామినేషన్ల ప్రక్రియ మొదలుపెట్టి, నవంబర్ 8న పోలింగ్ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిసిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఫలితాలను ప్రకటిస్తామని రాణి కుముదిని వెల్లడించారు. రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలోని 555 మండలాల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 1.12 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఈసీ పేర్కొంది. రిజర్వేషన్లకు సంబంధించిన గెజిట్‌ను కూడా ఇప్పటికే విడుదల చేసినట్లు ఆమె తెలిపారు.

# హీరో విజయ్ ఇంటికి బాంబు బెదిరింపులు



చెన్నై: తమిళ స్టార్ హీరో విజయ్ ఇంటికి బాంబ్ బెదిరింపుల మెయిల్ వచ్చింది. శనివారం రాత్రి విజయ్ సభలో తొక్కిసలాట జరిగి 39 మంది మరణించిన నేపథ్యంలో విజయ్ ఇంటికి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఈ రోజు ఉదయం 9:30ని ప్రాంతాలో చెన్నైలోనిలోని విజయ్ నివాసంలో బాంబులు పెట్టినట్లు దుండగులు రాష్ట్ర డీజీపీ ఆఫీసుకు ఈ-మెయిల్ చేశారు. అలాగే విజయ్ ఇంట్లోని టెలిఫోన్ కి కాల్ చేసి.. మరికొద్ది సేపట్లో ఇంటిని కూల్చేస్తున్నామని బెదిరించారు. దీంతో అప్రమత్తం అయిన అధికారులు హుటాహుటిన బాంబ్ స్క్వాడ్ తో వెళ్లి ఇంటి లోపల, బయట అణువణువున తనిఖీ చేసింది. అయితే హీరో విజయ్ ఇంట్లో ఎటువంటి బాంబులు, వాటి ఆనవాళ్లు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ముగిసిన మొదటి రోజు విచారణ


- ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది...



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది. సోమవారం ఉదయం 11 గంటల నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల తరుపు న్యాయ వాదులు పిటిషన్ దారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణకు పిటిషనర్లు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, తరుపు న్యాయవాదులు హాజరయ్యారు. అలాగే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వారి తరుపు న్యాయవాదులు విచారణలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ స్పీకర్‌కు పిటిషనవేసిన విషయం తెలిసిందే. రోజులు గడుస్తున్న స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదంటూ.. బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక ఆదేశాల జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది తాము పార్టీ మారలేదంటూ అఫిడవిట్ల పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులు కూడా వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. ఈ మేరకు నాలుగు రోజులు ఎమ్మెల్యేల విచారణ కొనసాగునుంది. దీనిలో భాగంగా మొదటి రోజు విచారణ ముగిసింది. కాగా, విచారణ అనంతరం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా..? లేదా సుప్రీంకోర్టును మరికొంత సమయం కోరుతారా..? అనేది రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# స్థానిక సంస్థ ల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- అధికారుల పాత్ర కీలకం...
- పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు...
- కలెక్టర్ పమేలా సత్పతి...



రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ వివరాలను ప్రకటించడంతో కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవోలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ రెండు విడతల్లో గ్రామపంచాయతీ (సర్పంచ్ వార్డు సభ్యులు)ఎన్నికలు మొత్తం ఐదు విడతల్లో నిర్వహించనున్నారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నవంబర్ 11 వరకు పూర్తి కానుందని వివరించారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో జిల్లాలో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. విధులు సమర్థవంతంగా నిర్వహించాలి..ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ఎన్నికలకు సంబందించిన శిక్షణ సిబ్బందికి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్ఓ బి. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, డీపీఓ జగదీష్, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్, కలెక్టరేట్ ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ప్రైవేట్ సంస్థలు కూడా భాగస్వామ్యం కావాలి



- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...

సమాజ సేవలో ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు కూడా భాగస్వామ్యమైతే రాష్ట్రం మరింత పురోగాభివృద్ధిలో పయనిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ విషయంలో ఈనాడు సంస్థల యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుంది. ఈనాడు యాజమాన్యం చూపుతున్న ఉదాత్తత, సిబ్బంది అంకితభావం ప్రశంసనీయం. సమాజంలో ఇలాంటి ఆలోచన మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. భూకంపం, వరద, అగ్నిప్రమాదం లాంటి విపత్తుల సందర్భంలో ఈనాడు సంస్థలు వెంటనే ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలవడం వారి సేవాతత్పరతకు నిదర్శనం. ఏదులాపురం మున్సిపాలిటీలోని జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి లెక్చరర్స్ కాలనీలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీలదత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఈనాడు యాజమాన్యం, సిబ్బంది తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. గత ఏడాది మున్నేరు వరద ముంపుతో జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం పూర్తిగా నీట మునిగి నిరుపయోగంగా మారింది. రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో ఈ పాఠశాల కొత్త భవనం నిర్మించడం జరుగుతోంది. కేవలం పత్రిక మాత్రమే కాదు,సమాజానికి శక్తిగా నిలుస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో ఎక్కడైనా విపత్తు సంభవించిన వెంటనే ఈనాడు సహాయనిధి ద్వారా బాధితులను ఆదుకోవడం, అవసరమైన చోట సాయం అందించడం వారి ప్రత్యేకత. మున్నేరు వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ఈ పాఠశాల కోసం కేవలం 13 నెలల్లోపే రూ.2 కోట్ల వ్యయంతో కొత్త భవనం నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయం.

# వేధింపులతో యువ డాక్టర్ ఆత్మహత్య



ఖమ్మం : మహారాష్ట్ర షిర్డీలో ఖమ్మం జిల్లాకు చెందిన డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన మరీదు వినోద్ (30) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన మరీదు కిషోర్, కోటేశ్వరి దంపతులకు వినోద్ ఏకైక కుమారుడు.. వినోద్ ను ఉన్నతంగా చదివివించారు.. వినోద్ డాక్టర్ కావాలని కలలు కన్నాడు. రష్యాలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు.. ఆ తర్వాత షిరిడీలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ప్రస్తుతం పీడియాట్రిక్ లో వినోద్ ఎండీ కోర్సు చదువుతున్నాడు. మరో ఆరు నెలల్లో కోర్సు పూర్తి కానుంది.. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీలో హెచ్ఓడీ, కొందరు సిబ్బంది వేధింపులు గురి చేయడంతో మనస్థాపానికి గురైన వినోద్.. తన రూమ్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## శ్రీ విద్యాధరి సన్నిధిలో వైభవంగా మూలా నక్షత్రం మహోత్సవం

**-భక్తులకు స్వర్ణ కిరీటంతో దర్శనమిచ్చిన శ్రీ విద్యా సరస్వతి...**

**-క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఠాధి పతులు శ్రీ విద్యా శంకర భారతి, శ్రీ మాధవానంద సరస్వతి...**

**-ఉత్సవాలకు హాజరైన కంచి పీఠం ప్రతినిధి తేలుకుంట రమేష్ గుప్త...**

**గజ్వేల్ సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా సోమవారం క్షేత్రంలో మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర భారతి, శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతిలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకా మొదటగా క్షేత్రంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో తెల్లవారుజామున మూలా నక్షత్ర మహోత్సవానికశ్రీ విద్యాధరి సన్నిధిలో వైభవంగా మూలా నక్షత్రం మహోత్సవంి అంకురార్పణ జరగగా, విశేష పంచామృతాభిషేకము, పల్లకి సేవ, లక్ష పుష్పార్చన, చండీ హెూమము, పుస్తక రూపిని సరస్వతీ పూజ, లలిత సహస్రనామ పారాయణము తదితర ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునుండే క్షేత్రానికి భక్తులు తరలిరావడం కనిపించగా, ఆలయ సముదాయం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా కంచి పీఠం ప్రతినిధి తేలుకుంట రమేష్ గుప్త, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తదితర ప్రముఖులు హాజరుకాగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. కాగా 3000 పైగా అక్షర స్వీకారాలు జరగగా, విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, మహా ప్రసాదం అందజేశారు.



## జ్ఞానానికి ఆదిదేవతగా శ్రీ విద్యాధరి

**-పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి, శ్రీ మాధవానంద సరస్వతి...**



**గజ్వేల్ సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి** జ్ఞానానికి ఆదిదేవతగా శ్రీ విద్యా సరస్వతి మాత ప్రసిద్ధికెక్కినట్లు పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర భారతి, శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ పేర్కొన్నారు. మూల నక్షత్ర మహోత్సవం సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే శ్రీ విద్యాధరి క్షేత్రం భక్తులు, ఆరాధకులకు ప్రత్యేక ఆకర్షణగా విలసిల్లుతోందని అన్నారు. ముఖ్యంగా జ్ఞాన సముపార్జనకు వర్గల్ చదువుల తల్లి సంపూర్ణ ఆశీస్సులు పొందాలని, దీంతో విద్య, నైపుణ్యత, సృజనాత్మకత, లలిత కళలు తదితర లక్ష్యసాధనకు మార్గం సుగమం చేసుకోవాలని ఆకాంక్షించారు. శక్తి స్వరూపంగా ప్రసిద్ధికెక్కిన శ్రీ విద్యాధరి క్షేత్ర సర్వశక్తి సామర్థ్యాలను ప్రసాదిస్తుందని, ఈ క్రమంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో సేవించాలని వివరించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామీజీలను ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ఆర్ ఎస్ ఎస్ శతవసంత ఉత్సవాలు



**గజ్వేల్ సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ విజయదశమి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు దేశ సేవలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈ సందర్భంగా ఆర్ ఎస్ ఎస్ ప్రముఖులు మాట్లాడుతూ దేశ సేవ చేయడంలో ఆర్ఎస్ఎస్ ముందుంటుందని, భారతావని ప్రజలు సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో గత 100 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ ఆర్ఎస్ఎస్ ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని సమాజ సేవ చేయడంలో ముందుంటుందని, హిందూ ధర్మం కాపాడడంలో ఆర్ఎస్ఎస్ అగ్రభాగాన నిలుస్తుందని గ్రామీణ ప్రాంతాల్లోకి ఆర్ఎస్ఎస్ వెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని , అక్టోబర్ 4 న గజ్వేల్ లో నిర్వహించే పద సంచాలన ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

## దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**-ఏలికట్టే మహేందర్ జిల్లా ప్రచారక్..**

**చందుర్తి,29 సెప్టెంబర్,మన వార్త.**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు ఐనా సందర్భంగా శత జయంతి ఉత్సవాలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో (విజయ దశమి ఉత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా ప్రచారక్ ఏలికట్టే మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విజయదశమి ప్రాముఖ్యత, సంఘస్థాపనకు దారితీసిన అంశాలను ప్రస్తావిస్తూ స్వతంత్రానికి పూర్వం నుండి మొదలుకొని సంఘ్ పరివార్ దేశ హితం కోసం ఎన్నో కార్యక్రమాలు చేసిందని, 1925 నుండి నేటి వరకు దేశంలో ఎంతో మందిని జాతీయవదులుగా తయారుచేసి సమాజానికి ఎంతో మేలుచేసిందని తెలిపారు.సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ పౌరులందరు పంచ పరివర్తన్ పేరుతో సామజిక సమరసత, కుటుంబ ప్రభోధం, పర్యావరణ పరిరక్షణ,స్వ దేశీ, మరియు పౌర నియామవాలి పాటించాలని తెలియజేశారు. సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనీ మొదలైన విషయాల గురించి స్వయం సేవకులకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు గ్రామ పెద్దలు, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

## వర్గల్ క్షేత్రంలో డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ప్రత్యేక పూజలు



**గజ్వేల్ సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి**

వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహెూత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూలా నక్షత్ర విశేష పూజల్లో ఆయన పాల్గొనగా, ఆలయ వేద పండితులు నర్సారెడ్డిని శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ నీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### లింగంపల్లి నగర రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ [ఆర్ ఎస్ ఎస్] విజయదశమి ఉత్సవం చందానగర్

## హుడా కాలనీ లోని లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 29 ( మన వార్త న్యూస్)**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) విజయదశమి ఉత్సవం లింగంపల్లి నగర లోని చందానగర్ హుడా కాలనీ లోని లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలోహూ ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా, పీ సత్యనారాయణ రాజు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పాల్గొన్నారు, వక్తగా విజనంపాటి రాఘవరావు గారు, పాల్గొన్నారు, అనేక మంది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయం సేవకులు పూర్ణ గణవేష్ (ఫుల్ యూనిఫారం) ధరించి పాల్గొన్నారు.కార్యక్రమంలో శక్తిని ఆరాధిస్తూ ఆయుధ పూజ చేయటం జరిగింది. మహిళలుశ్రీ లలితా సహస్ర పారాయణం, కోలాటం జరిగింది. భరతమాతను ఆరాధిస్తూ ఏకాత్మతా స్తోత్రం అందరూ కలిసి పఠించటం జరిగింది. ప్రేరణాదాయకమైన అమృతవచనం, శత వసంతాలు జరుపుకున్న సంఘ గీతాన్ని ఆలపించటం జరిగింది.వక్త మాట్లాడుతూ "అధర్మంపై ధర్మం యొక్క విజయం విజయదశమి. 1925 వ సంవత్సరంహూ విజయదశమి రోజు ప్రారంభించబడ్డ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనేక అవరోధాలను అధిగమించి, ఎన్నో విజయాలను సాధించి ఈ 2025 వ సంవత్సరం విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ లోని హిందువులు భారతదేశానికి చేరుకోవటంలో సహాయం చెయ్యటం, దేశ సంస్కృతికి చిహ్నమైన రామజన్మభూమి ఆలయ నిర్మాణం, కన్యాకుమారిలో వివేకానంద స్మారక నిర్మాణం, ప్రకృతి విపత్తులైన దివిసీమ ఉప్పెన, కరోనా సమయాలలో ప్రజలకు అండగా ఉండటం, వ్యక్తి నిర్మాణం ద్వారా ప్రజలలో దేశభక్తిని పెంచటం వంటివి ఆర్ ఎస్ ఎస్హూ విజయాలలో కొన్ని. ప్రజలుహూ విలువలతో కూడిన జీవనాన్ని సాగించాలని పంచపరివర్తన్ పేరుతో పౌర విధులు, కుటుంబ ప్రబోధన, సామజిక సమరసత, స్వదేశీ మరియు పర్యావరణ పరిరక్షణ అనే అంశాలను పాటించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్దేశించింది అన్నారు.

## బాబు క్యాంపు శ్రీ కనకదుర్గఅమ్మవారి దేవాలయంలో ఘనంగా మూల నక్షత్ర సరస్వతి పూజ




**భద్రాది కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29 (మన వార్త ప్రతినిధి)**

స్థానిక బాబు క్యాంపులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో సోమవారం నాడు దేవీ నవరాత్రుల వేడుకలు భక్తి శ్రద్ధలతో సాగాయి. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా ప్రత్యేకంగా సరస్వతి పూజ నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే దేవాలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ కనిపించింది. అమ్మవారికి కుంకుమపూజలు, ప్రత్యేకనైవేద్యాలుసమర్పించగా, భక్తులు "జై కనకదుర్గమ్మ" నినాదాలతో గర్భగుడి మారుమ్రోగించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో తళుకులీనగా దర్శనార్థం వచ్చి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ కుంచె సత్యనారాయణ మాట్లాడుతూ, "ప్రతి ఏడాది నవరాత్రులలో మూల నక్షత్ర దినం ఎంతో ప్రత్యేకమైంది. భక్తులు అమ్మవారి అనుగ్రహంతోసుఖసంతోషాలు శాంతి, సంపదలు పొందాలని కోరుకుంటారు. ఈసారి కూడా కార్యక్రమాలువిజయవంతంగా జరిగాయి" అని తెలిపారు. పూజా కార్యక్రమాలలో పిల్లలు, పెద్దలు, బస్తీవాసులు, భవానీలు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవాలయ పరిసరాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కలిగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇండేటి శ్రీనివాస్, వై రామకృష్ణ, సాక పుష్ప రాజ్, మాకే చంద్రావు, సుబ్బారావు, భాస్కర్, అయిత బత్తుల సురేష్, ఎన్ శివకుమార్, సురేష్, సిహెచ్ దుర్గారావు, బొత్తారెడ్డి, వి సుబ్రహ్మణ్యం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త ప్రభావం బతుకమ్మ ఘాటులో మరమ్మతు పనులు ప్రారంభం


మన వార్త
MANA VAARTHA
సుజాతనగర్ బతుకమ్మ ఘాటు వద్ద సౌకర్యాల లోపం ప్రజలకు ఇబ్బందులు
epaper.manavaartha.net



**-ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేసిన అధికారులు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29 (మన వార్త ప్రతినిది)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం కేంద్రంలోని బతుకమ్మ ఘాటు వద్ద సౌకర్యాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మన వార్తలో ప్రచురితమైన కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. సమస్యను సీరియస్‌గా పరిగణించి ఘాటులో మరమ్మతు పనులు ప్రారంభించారు. బతుకమ్మ వేడుకలకు పెద్ద ఎత్తున మహిళలు, కుటుంబాలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రస్తుతం ఘాటులో పూడిక తొలగింపు, రోడ్ల మరమ్మతులు, లైటింగ్ ఏర్పాటు, నీటి పారుదల వ్యవస్థ బలోపేతం వంటి పనులు జరుగుతున్నాయి. ప్రజలు సురక్షితంగా పండుగ జరుపుకోవడానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. స్థానికులు మాట్లాడుతూ %-% సమస్యపై స్పందించి తక్షణ చర్యలు తీసుకున్న అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. "మన వార్తలో సమస్య ప్రస్తావించడంతోనే అధికారులు దృష్టి సారించి పనులు ప్రారంభించారు. పండుగకు ముందు ఏర్పాట్లు పూర్తి కావడం మాకు ఆనందంగా ఉంది" అని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని, ప్రజలు భయపడకుండా ఘాటుకు వచ్చి పండుగలో పాల్గొనాలని సూచించారు.

## లక్ష్మీ అమ్మవారు ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు అనుగ్రహం



**భద్రాచలం రూరల్, సెప్టెంబర్ 29, మన వార్త ప్రతినిధి** భద్రాచల దివ్య క్షేత్ర అనుబంధ ఆలయం అయిన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో ఏడవ రోజు అయిన ఈరోజు శ్రీ లక్ష్మీ అమ్మవారు ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు ఇట్టి కుంకుమార్చనలో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. తదుపరి గ్రామంలో గల చిన్నారి విద్యార్థులను ఆలయంలోకి తీసుకోనివచ్చి లక్ష్మీ అమ్మవారి అర్చన చేసి వారికి అమ్మవారి కానుకగా వారి చదువులు సక్రమంగా మంచిగా జరిగే విధంగా ఆశీర్వదిస్తూ వారికి పుస్తకము, పెన్నులు అందించుట జరిగినది. ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్ వారి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీకోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు , వెంకటాచార్యులు పాల్గొన్నారు.. రేపటి రోజున శ్రీ వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తారు.

## అనంతారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 29 (మనవార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. వాడవాడలా చిన్నాపెద్దా తేడా లేకుండా మహిళలు సమూహాలుగా చేరి బతుకమ్మ ఆడి పాడారు. పూలతో చేసిన రంగురంగుల బతుకమ్మలు గ్రామ వీధులను కళకళలాడించాయి. ప్రపంచంలో ఎక్కడైనా పువ్వులతో దేవుడిని పూజిస్తారు. కానీ తెలంగాణలో మాత్రం పువ్వులనే దేవతగా ఆరాధించే ప్రత్యేకత బతుకమ్మ పండుగదే. ప్రకృతిని పూజించే ఈ పండుగను ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. గౌరీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించి,బతుకమ్మ పాటలతో ఊరంతా మారుమ్రోగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుష్పలత మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడుతూ,గ్రామ మహిళలతో ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. ప్రతి వాడ నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి పాల్గొనడంతో అనంతారం గ్రామం ఉత్సవ కాంతులతో మెరిసిపోయింది. చివరగా పోయిరావమ్మా బతుకమ్మ...మళ్లీ వచ్చే ఏడాది వరకు మళ్లీ సల్లగా చూడు అంటూ మహిళలు సాంప్రదాయ గీతాలు పాడుతూ,బతుకమ్మలను సమీపంలోని బిక్క వాగులో నిమజ్జనం చేసి సంబరాలకు ముగింపు పలికారు.

## స్వస్థ్ నారిసశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా చిన్నారులకు చికిత్స



**– పిల్లల వైద్యులు కాప్రా విజయ్..**

**దుమ్ముగూడెం, సెప్టెంబర్ 29, మన వార్త ప్రతినిధి.**

స్థానిక దుమ్ముగూడెం ప్రాథమిక వైద్యశాల నందు ఈ రోజు సోమవారం, స్వస్థ్ నారిసశక్త్ పరివార్ అభియాన్ ద్వారా 65 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు మహిళలకు చిన్నపిల్లల తల్లిదండ్రులకు డాక్టర్ కె విజయ్ మరి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి అవగాహన కల్పించారు. సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందించి, తల్లి శిశు ఆరోగ్యాన్ని కాపాడి, మహిళా శ్రేయస్సును జాతీయ శక్తితో అనుసంధానించడమే ఈ ప్రత్యేక చొరవ యొక్క ప్రధాన లక్ష్యం.డాక్టర్ విజయ్, పిల్లల వైద్యులు. వీటి లక్ష్యాలు మహిళలు, పిల్లల ఆరోగ్యం మరియు పోషకాహారాన్ని మెరుగుపరచడం, శిశువులకు రోగనిరోధక టీకాలు అందించడం రక్తహీనత నివారణకు ఆహార సలహాలు అందిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరావుపేట లో నీటి దాహార్తి తీర్చిన కాంగ్రెస్ పార్టీ



**గంభీరావుపేట. సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి..**

గంభీరావుపేట మండల కేంద్రంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో కాలనీ వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయాన్ని కాలని వాసులు వెంటనే మండల అధ్యక్షులు యండి హమీద్ దృష్టికి తీసుకపోగా హమీద్ వెంటనే కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కెకే మహేందర్ రెడ్డి కి తెలుపగా వారు కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్యులు ఆది శ్రీనివాస్ మరియు పొన్నం ప్రభాకర్ సహకారంతో కలెక్టర్ చొరవతో ఇట్టి త్రాగు నీటి సమస్యను తీర్చేందుకు ఇ రోజు బోరు మోటార్లు బిగించి పలు చోట్ల ప్రజలకు నీటిని అందించడం జరుగింది అలాగే గంభీరావుపేట మండల ఆడపడుచులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు హమీద్ ఇ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గంబీరావుపెట మండల అధ్యక్షులు యండి హమీద్ ఎయంసి డైరెక్టర్ ఏడబొయిన ప్రభాకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపల్లి, మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య, పార్టీ సోషల్ మీడియా శంకర్, సీనియర్ నాయకులు బంగ్ల రాజు గౌడ్,పెద్దవేణి మల్లయ్య,ఎగదండి మహేష్, బంటు ప్రసాద్, మరియు కాలని పెద్దలు ఆడపడుచులు తదీతరులు పాల్గొన్నారు.

## దుర్గామత ప్రత్యేక పూజలో పాల్గొన్న "ఎలుగంటి మధుసూదన్ రెడ్డి"



**చేవెళ్ల నియోజకవర్గం సెప్టెంబర్ 29:మన వార్త ప్రతినిధి**

–దేవి నవరాత్రులలో భాగంగా షాబాద్ మండంలోని మిద్దెంగూడ గ్రామంలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య,గుండాల అశోక్, మాజీ సర్పంచులు మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,బోకుల లింగం,బేగరి ఆంజనేయులు,దండు రాహుల్,గౌరీశ్వర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు గౌడ్, నాయకులు సుభాష్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి,చేవెళ్ల స్వామి, అంజిరెడ్డి, బెగారి శేఖర్ ,యాదయ్య , ప్రతాప్ రెడ్డి ,సూర్య భాయ్, రఫిక్, రమేష్, కిషోర్, రాఘవేంద్ర స్వామి, శ్రీనివాస్, మరియు అమ్మవారి భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మొరంపల్లి బంజర్ లో గంజాయి కలకలం



**–గంజాయి కారును చాక చక్యంగా పట్టుకున్న ఎస్సై మెడ ప్రసాద్...**

**బూర్గంపాడు, మనవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ లో నిషేధిత గంజాయి కారు కలకలం రేపింది. పక్క సమాచారం మేర బూర్గంపాడు పోలీస్ సిబ్బంది మొరంపల్లి బంజర ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద అనుమానిత కారు హర్యానా స్టేట్ రిజిస్ట్రేషన్ అదుపులో తీసుకోని డ్రైవర్ ను అరెస్టు చేశారు. పట్టుబడిన గంజాయిని పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో పంచనామా చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి 205 కేజీలు ఉండగా దీని విలువ మార్కెట్లో సుమారు 1కోటి 2లక్షల 61వేలు ఉంటుందని బూర్గంపాడు ఎస్సై మెడ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. మొరంపల్లి బంజర్ లో ఈ ఏడాది గంజాయి వాహనాలు కలకలం రేపటం ఇది మూడోసారి. చట్టాలు కఠినంగా ఉన్నప్పటికీ అక్రమార్కులు అదేచ్ఛగా నిశాధిత గంజాయిని రవాణా చేస్తూ అధికారులకు సవాల్ విసిరుతున్నారు. నిషేధిత గంజాయిని నిర్మూలించడంలో అధికారులు పాత్ర అమోఘం.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలుసరస్వతీ దేవి అలంకరణ

**కల్వకుర్తి. సెప్టెంబర్ 29 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి టెంపుల్ లో ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచేకుంకుమార్చన,అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ పురపాలక సంఘం ఛైర్మన్ లు శ్రీశైలం, సత్యం అమ్మవారికి ప్రత్యేకపూజలునిర్వహించారువారిని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్ట్ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. ఈసందర్భంగా జైపాల్ యాదవ్,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చెయ్యడం పుట్టుక తో నేర్చుకున్నారు అని, ప్రతి సంవత్సరం వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. జైపాల్ యాదవ్ , ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గోవర్ధన్, విజయ్ గౌడ్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ సతీమణి గీతా రెడ్డి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు వారి కుటుంబ సభ్యుల ద్వారా పంపించడం జరిగింది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆనంతరం పెద్ద మంగళహారతి భక్తులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ , పెద్ద సంఖ్యలో మహిలలు పాల్గొని అమ్మవారి కి వాడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాల్వంచ లో ఎంపీ రఘురాం రెడ్డి కి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29( మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెంపాల్వంచ పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కి పాల్వంచలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ ఛైర్మెన్ కొత్వాల శ్రీనివాస రావు నాయకత్వంలో కాంగ్రెస్.నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్వాల ఎంపీ ని శాలువా బొకేలతో సత్కరించారు. ఎంపీ పాల్వంచ లో పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, జాలె జానకి రెడ్డి,బద్ది కిషోర్, వై వెంకటేశ్వర రావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్, ఎస్ కె చాంద్ పాషా, డిష్ నాగేశ్వర రావు, ఎర్రంశెట్టి మధు, వాసుమల్ల సుందర్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి, షేక్ భాషా, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్ కొత్తపల్లి రవి, శ్రీలతా రెడ్డి, బండి నాగరాజు, బోగిని సందీప్, వాసుమల్ల సోమయ్య, బొందిలి రాంబాబు, కాపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మతం మారిన వారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారీచేయరాదు : పంజాల అశోక్ గౌడ్



**గజ్వేల్ సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ మతానికి సంబంధించిన ఎస్సీ ఎస్టీ కులం వారు క్రిస్టియన్ మతానికి మతమార్పిడి అయినవారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేయడం వల్లన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు విద్యా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ప్రభుత్వ ఉద్యోగుల రిజర్వేషన్లు నిజమైన ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన వారు ఈ రిజర్వేషన్లు దక్కడం లేదు క్రిస్టియన్ మతానికి మతమార్పిడి అయిన తర్వాత కూడా హిందూ మతానికి చెందిన ఎస్సీ ఎస్టీ కులం సర్టిఫికేట్ పొందుతున్నారు కావున మత మార్పిడి అయినవారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేస్తే నిజమైన ఎస్సీ ఎస్టీ వారు నష్టపోతున్నారు కావున ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ కొరకు అప్లై చేస్తే పూర్తి విచారణ చేసిన తర్వాతే సర్టిఫికెట్ ఇవ్వగలరని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్ మండల ప్రధానకార్యదర్శి ఇప్ప స్వామి మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మండల కార్యదర్శి చందు బిజెవైయం నాయకులు అనిల్ మండల నాయకులు గడ్డం నవీన్ మురారి లక్ష్మణ్ మహిపల్ మదు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ సిపిగా బాధ్యతలు తీసుకున్న వి.సి. సజ్జనర్ ఐపిఎస్ ను శాలువాతో సన్మానించిన చింతపల్లి వెంకటయ్య గౌడ్



**కల్వకుర్తిసెప్టెంబర్ 29 మన వార్తా ప్రతినిధి**

హైదరాబాద్ లోని కళాభవన్ లో ఆర్టీసీ ఎం.డి.సర్జనర్ గతంలో బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం జరిగింది.గత కొన్ని సంవత్సరాలు నిర్వహించిన సజ్జనర్ ఐపీఎస్ బస్ భవన్ ఎండిగా మచ్చలేని మనిషిగా చక్కటి ఘనత సాధించారు.అనంతరం ఇటీవల ట్రాన్ఫర్ లో భాగంగా హైదరాబాద్ సి.పి.గా కమిషనర్ గా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా కళాభవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో మాడుగుల మండలం కలకొండ గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన అలాగే సీసీ కెమెరాలు సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన చింతపల్లి వెంకటయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా సర్జనార్ ఐ.పీ.ఎస్.ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఐపీఎస్ సజ్జనర్ మాట్లాడుతూ మాడుగుల మండలం కలకొండ గ్రామంలో సొంత ఖర్చులతో కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని కలకొండ గ్రామ ముద్దుబిడ్డ చింతపల్లి వెంకటయ్య గౌడ్ ను అభినందించారు.

## తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఉమ్మడి ఖమ్మంజిల్లా అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించిన టీజేఎంయు మండల అధ్యక్షులు,నియోజకవర్గ అధ్యక్షులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29 (మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, టీజేఎంయు జిల్లా ఆఫీసు నందు నూతన నూతనంగానియమించబడిన, అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించిన, టీజేఎంయు మండల అధ్యక్షులు మరియు నియోజకవర్గ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి చెన్నబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ బలోపేతానికి, నా వంతు బాధ్యతగా పనిచేస్తానని, రాష్ట్ర కమిటీ నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్, కి మరియు స్టేట్ జాయింట్ సెక్రెటరీ, సతీష్ కి, స్టేట్ జెనరల్ సెక్రటరీ సురేష్ యాదవ్ కి, తెలంగాణ స్టేట్ ఈసీ మెంబర్ చామల ప్రవీణ్,కి ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో టీజేఎంయు యూనియన్ ని బలోపేతం చేయడానికి నా వంతు కృషిగా, ప్రతి మండల కేంద్రంలోని, మండల అధ్యక్షులు కార్యదర్శిలతో సంప్రదించి, ఎక్కువమందిని సభ్యులు చేర్పించడంలో నా వంతు, బాధ్యతగా పనిచేస్తానని, జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా, జర్నలిస్టుల సమస్యల సాధనకై, వారి సమస్యల పరిష్కారానికి, శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, వారికి వచ్చే బెనిఫిట్స్, జర్నలిస్టులకు చేర్చే వరకు, అవి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బస్సు పాసులు, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లులు, అదేవిధంగా జర్నలిస్టులపై దాడులపై, జర్నలిస్టులో పై అక్రమ కేసులను, ఎత్తి వేసే వరకు నా వంతు బాధ్యతగా పనిచేస్తానని, రాష్ట్ర నాయకత్వం ఏ పిలుపునిచ్చిన, వారి సూచన మేరకు పనిచేస్తానని, ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను, ఈ యొక్క కార్యక్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు, అపర్ణ, చుంచుపల్లి మండల అధ్యక్షులు, అరుణ్ తేజ, కొత్తగూడెం మండల అధ్యక్షులు, బానోత్ రామ్ నాయక్, చంద్రుగొండ మండల అధ్యక్షులు, లక్ష్మణ్ నాయక్, జూలూరుపాడు మండల కార్యదర్శి, మార్కు, టీజే ఎం యు కమిటీ మెంబర్, రవీందర్, తదితరులు పాల్గొని యొక్క కార్యక్రమం విజయవంతం చేసినారు.

## సామాజిక సమరసతను ప్రజలందరూ పాటించాలి ఆర్ఎస్ఎస్ పిలుపు



**–కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు..**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 29 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవం లో ముఖ్య వక్త కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 ఈ విజయదశమి రోజున ప్రారంభమైందని 2025 విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అన్నారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో శాఖలు మరియు జనజాగరణ,హిందూ సమ్మేళనాలు,యువకుల సమ్మేళనాలు,ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు,కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు,తిరుమలలో ఏడుకొండలను,రామసేతును కాపాడుకోవడం లాంటివి అనేక విజయాలు సాధించాం అన్నారు. వరదలు,తుఫాను,భూకంప సమయాలలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించడం,భారతదేశంతో పాకిస్తాన్, చైనా యుద్ధ సమయాలలో సైనికులకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సహకారం అందించారు అని తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలబడింది అన్నారు. ఆర్ఎస్ఎస్ లో తయారైనటువంటి స్వయంసేవకులు అన్ని రంగాలలో పనిచేస్తున్నారని అన్నారు. పంచ పరివర్తన లో భాగంగా సమాజంలో కుల,వర్గ,మత భేదం లేకుండా ఉండడం,పౌర విధులు నిర్వర్తించడం,స్వదేశీ వస్తువులను వినియోగించడం,పర్యావరణాన్ని పరిరక్షించడం,కుటుంబ విలువలను కాపాడుకోవడం,పాటించడం విషయాలను తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గుడిసెల జితేందర్ గౌడ్,ఖండ కార్యవాహ్ తాటిపల్లి మహేష్,శారీరక్ ప్రముఖ్ కంకటి శ్రీకాంత్,ఉపమండల ప్రముఖ్ గురజాల రాజిరెడ్డి,పయ్యావుల ఎల్లయ్య,కోల సంతోష్,అమ్ముల అశోక్,ముత్యంరెడ్డి,మరియు వివిధ గ్రామాల స్వయం సేవకులు ప్రజలు,వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎస్సై హెచ్చరిక




**- దసరా ఉత్సవాలపై ప్రత్యేక చర్యలు..**

**కోరుట్ల సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి**
రాబోయే దసరా ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలలో భాగంగా, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్స్ మరియు సస్పెక్ట్ షీటర్స్‌ను పోలీస్ స్టేషన్ వద్దకు పిలిపించి హెచ్చరించినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ప్రజలు ఎటువంటి గొడవలు, వివాదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు పోలీసు అధికారులకు సహకరించాలని, శాంతి భద్రతలను కాపాడాలని ఎస్సై పిలుపునిచ్చారు.

# పత్తికుంటపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ..



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని పత్తికుంటపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ జరిగింది.తెలంగాణ సంప్రదాయానికి తగిన విధంగా పూల పండుగ బతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో ఆడి,పూలతో అలంకరించారు.ఈ బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులపాటు సాగుతాయి.ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన సంబరాలు చివరలో సద్దుల బతుకమ్మతో ముగిశాయి.మహిళలు గౌరీదేవిని పూజించి,అందరికీ సుఖశాంతి కలగాలని ఆశ చేశారు.చివరలో బతుకమ్మను సమీపంలోని నీటి కోలంలో నిమజ్జనం చేసి,పూలతో అలంకరించిన నైవేద్యాన్ని సమర్పించారు.సంబరాలకు యువజన నాయకులు జుట్టు శేఖర్,భాస్కర్,రమేష్,మాహేంద్ర,నవీన్,నరేష్‌లు సమన్వయం చేసి, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చూసారు.

# బతుకమ్మ పూలతో పూలవనం వలె కొండగట్టు ఆలయం



**కొండగట్టు, సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి)**
కొండగట్టు ఆలయం ప్రాంగణం బతుకమ్మ పూలతో ఒక అద్భుతమైన పూలవనంలా ముస్తాబైంది. వివిధ రకాల రంగురంగుల పూలతో తయారైన బతుకమ్మలు వలయవలయంగా అలంకరించబడటంతో ఆలయం చుట్టూ అపూర్వమైన అందం కనువిందు చేసింది. మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చేతులు కలిపి చిందులు వేస్తూ వాతావరణాన్ని మరింత భక్తిమయంగా, ఆనందభరితంగా మార్చారు. గులాబీలు, బంతిపూలు, తంగెడు పూలు, గన్నేరు పూలు వంటివి కలిసిన పూలరంగు, పరిమళం ప్రతి భక్తుడి హృదయాన్ని ఆనందంతో నింపింది. ఆలయం ముందు ఏర్పాటు చేసిన బతుకమ్మలతో సర్వత్రా పూలకళ, పూలసోయగం పరచి ఉన్న దృశ్యం చూస్తే నిజంగానే ప్రకృతి అందాలను సాక్షాత్కరించినట్లే అనిపించింది. ఈ సందర్భం భక్తుల హర్షధ్వానాలతో, సాంప్రదాయ గానాలతో ఉత్సాహంగా సాగి, కొండగట్టు దేవాలయానికి ఒక ప్రత్యేకమైన ఆభరణంలా నిలిచింది.

# చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



**చేవెళ్ల సెప్టెంబర్ 29 : మన వార్త ప్రతినిధి**
ప్రభుత్వ ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ వెంకటేశం ఆధ్వర్యంలో చేవెళ్ళ మునిసిపలిటీ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం జరిగింది.ఇందులో మునిసిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది,మహిళలు పాల్గొనడం జరిగింది.

# బతుకమ్మ ఎత్తుకున్న మాజీ వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.మాజీ వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాన బతుకమ్మను ఎత్తి పండుగకు ప్రారంభం ఇచ్చారు.ఆయన మాట్లాడుతూ,సంప్రదాయం ప్రకారం ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మను మా గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని, తెలంగాణ సంప్రదాయానికి తగిన విధంగా పూల పండగ బతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో ఆడి పూలతో అలంకరించి,గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలసి బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవడం మా సంస్కృతికి ప్రతీక అని తెలియజేశారు.

# నార్లాపూర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**నడికూడ,సెప్టెంబర్ 29 (మనవార్త ప్రతినిధి రమేష్)**
నడికూడ మండలంలోని నార్లాపూర్ గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.వాడవాడలో చిన్నాపెద్దా తేడా లేకుండా మహిళలు సమూహాలుగా చేరి బతుకమ్మ ఆడి పాడారు.పూలతో చేసిన రంగు రంగుల బతుకమ్మలు గ్రామ వీధులను కళకళలాడించాయి.ప్రపంచంలో ఎక్కడైనా పువ్వులతో దేవుడిని పూజిస్తారు.కానీ తెలంగాణలో మాత్రం పువ్వులనే దేవతగా ఆరాధించే ప్రత్యేకత బతుకమ్మ పండుగ.ప్రకృతిని పూజించే ఈ పండుగను ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు .గౌరీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించి,బతుకమ్మ పాటలతో ఊరంతా మారుమ్రోగింది.కార్యక్రమంలో ప్రతి వాడ నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి పాల్గొనడంతో నార్లాపూర్ గ్రామం ఉత్సవ కాంతులతో మెరిసిపోయింది. ఈ కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు కైవసం చేసుకుంటాం : విద్యాసాగర్ రావు



**కోరుట్ల సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి** జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని తెలిపారు. సోమవారం మెట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ నాయకత్వం పట్ల విస్తృతంగా వ్యతిరేక భావన నెలకొన్నదని అన్నారు. ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పే రోజులు దరిదాపుల్లోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, "ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించాలని కసితో ఉన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన దొంగ హామీల వల్ల ప్రజల్లో అసంతృప్తి ఎక్కువ అయింది. ప్రతి ఇంటికి వెళ్లి ఆయన తీరును వివరించాలని కార్యకర్తలందరూ కృషి చేయాలి," అని పిలుపునిచ్చారు. అలాగే, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడమే మార్గమని చెప్పారు. పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లి తమ సేవా కార్యక్రమాలను వివరించాలని సూచించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహానికి భూమి పూజ




**హనుమకొండ సెప్టెంబర్ 29(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ హంటర్ రోడ్ గౌడ హాస్టల్ భవనం వద్ద బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహామునకు భూమి పూజ కార్యక్రమం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమాండ్ల మధుసూదన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ 350 సం.క్రితమే మొగలాయి చక్రవర్తులు చేస్తున్న అరాచకాలను చూసి చలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారిని ఎదుర్కొనుటకు తన చుట్టూ ఉన్న బహుజన కులాలను చేరదీసి వారికి యుద్ధ మెలుకువలు నేర్పి మొగులాయి చక్రవర్తుల పైన మీద దండయాత్ర చేసి వారి కోటాలను కోళ్లగొట్టి బహుజన రాజ్యాన్ని స్థాపించిన గొప్ప బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.అంత గొప్ప వీరుడు పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతి గ్రామంలో గౌడ కులస్తులు ప్రతిష్ఠించాలని, పాపన్న ను స్ఫూర్తిగా తీసుకొని బహుజనులు రాజకీయాల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గోపా వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్, గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్,గోపా గ్రేటర్ జిల్లా అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ పోశాల పద్మ – స్వామి గౌడ్, వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల వెంకటేశ్వర గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు బోనగాని యాదగిరి గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బత్తిని రమేష్ గౌడ్, అంబలా సూర్య నారాయణ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్,గట్టు నరేష్ గౌడ్, కునూరు రంజిత్ గౌడ్, బండారి జనార్దన్ గౌడ్,మాచర్ల శరత్ గౌడ్,ఆనంతుల రమేష్ గౌడ్, శ్రీపతి గోపి గౌడ్,తాబేటీ వెంకన్న గౌడ్,జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, గౌని సాంబయ్య,బుర్ర శ్రీనివాస్ గౌడ్,పులి మోహన్ గౌడ్, బొమ్మగాని ఆదర్శ్ గౌడ్,శ్రీపతి రమేష్ గౌడ్ పెరుమాండ్ల అనిల్, తీగల లక్ష్మణ్ గౌడ్, పంజల జ్ఞానేశ్వర్,చిర్ర సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...



**చందుర్తి. సెప్టెంబర్ 29. మన వార్త**
సంస్కృతి, సంప్రదాయా లకు పెద్దపీట వేసే భారత దేశంలో మరెక్కడా లేని విధంగా ఒక్క తెలంగాణ ప్రాంతంలోనే తీరొక్క పూలతో తొమ్మిది రోజుల పాటు జరుపుకునే బతుకమ్మ పండుగ. మిగతా రోజుల్లో దేవుళ్లను పూలతో పూజిస్తే, తెలం గాణలో మాత్రం బతుకమ్మ పండుగ సందర్భంగా తీరొక్క పూలను బతుకమ్మగా పేర్చి పూజిస్తుంటారు.చందుర్తి మండలంలోని తొమ్మిద వ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలను మండల వ్యాప్తంగా ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు.మండలం తో సహా అన్ని గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు అంబరన్నాంటాయి. మొదటి ఎనమిది రోజులు చిన్న చిన్న బతుకమ్మ లను పేరుస్తూ వేడుకలను నిర్వహించిన ఆడపడుచులు "సద్దుల బతుకమ్మ" రోజు పెద్ద బతుకమ్మ మొదటి ఎనమిది రోజుల వేడుకల కంటే చివరి రోజు పండుగ ఎంతో విశేషంగా జరుపుకున్నారు. కిష్టంపేట, జోగాపూర్, మరిగడ్డ, లింగంపేట, బండపల్లి లో బంతిపులతో చాలా పెద్ద ఆకృతిలో బతుకమ్మలు పేర్చారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...

**చిన్న శంకరంపేటసెప్టెంబర్ 29( మన వార్త ప్రతినిధి)**
చిన్న శంకరంపేట మండల కేంద్రం తోపాటు పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి బతుకమ్మ పాటలతో ఆటలాడారు, స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ బతుకమ్మ నిమర్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేశారు, స్థానిక ఎస్ఐ నారాయణ గౌడ్ తన సిబ్బందితో బతుకమ్మ నిమజ్జన పరిసరాలను పర్యవేక్షించారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నదని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి, బతుకమ్మ నిమజ్జనం తర్వాత మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

# ఎన్నికల అమలుపై వీడియో కాన్ఫరెన్స్




**ములుగు సెప్టెంబర్ 29 మనవార్త**
రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు, దివాకర టి. ఎస్, ఎస్పీ శబరిష్, ఎస్పీ శివం, అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వీఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు, కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు. అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో మాత్రమే పనిచేస్తారని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం, పార్టీ ర్యాలీలో పాల్గొనడం, మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని, అలాంటి సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు.ఈ రోజు నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారు.ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సుడు ల్యాండ్ సర్వేర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్లు



**మునగాల సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి )** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణను పూర్తి చేసుకొని లైసెన్సుడు ల్యాండ్ సర్వేర్లుగా గుర్తింపు పొంది మునగాల సర్వేయర్ సరిత ఆధ్వర్యంలో అప్రెంటిసిని పూర్తిచేసుకున్న ల్యాండ్ లైసెన్స్ సర్వేయర్లు, సోమవారం మునగాల తహసిల్దారు సరిత మరియు ల్యాండ్ సర్వేయర్ సరిత కు గౌరవార్థం తహసిల్దార్ కార్యాలయంలో సన్మానం చేసినారు. ఈ సందర్భంగా మునగాల తహసిల్దార్ సరిత మాట్లాడుతూ..సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్లను పూర్తిస్థాయిలో గ్రామాలలో భూముల కొలతల విషయంలో పూర్తిస్థాయిలో వారి వారి సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న లైసెన్సుడు సర్వేయర్లు ఈట ప్రశాంత్,గోపీనాథ్ రెడ్డి,వంశీ, శ్రీశైలం,నరేష్,రాజేష్,సాయి తేజ, రాజేష్,అక్షయ్,అరుణ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మునగాల సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి )** మునగాల మండలం ఆకు పాముల సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు ఆ సబ్ స్టేషన్ పరిధిలోని ఉన్న ఆకుపాముల, కోదండరాంపురం, కటకమ్మ గూడెం, వాయల్సింగారం, మరియు వివిధ ఇండస్ట్రీలకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మునగాల విద్యుత్ శాఖ ఏఈ వికాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నాణ్యమైన విత్తనాన్ని ప్రతి రైతుకు అందిస్తాం




**-జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త శ్వేత..**

**నార్సింగి సెప్టెంబర్ 29 ( మన వార్త ప్రతినిధి) :** జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త శ్వేత మండల పరిధి లోని పలు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ "క్వాలిటీ సీడ్ ఇన్ ఎవ్రీ విలేజ్" పథకం ద్వారా ప్రతీ గ్రామ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తామని తెలిపారు. రైతులు పండిస్తున్న ఎంటీయూ 1010 రకమైన పంట పొలాలను పరిశీలించారు. క్షేత్ర స్థాయి పర్యటన సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజ్రుంభణ, శేరిపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, రైతులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం హరిత



**-శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు..**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -29 ( మనవార్త ప్రతినిధి )** జిల్లా కలెక్టర్ గా ఎం. హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన ఎస్పీ...



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 29 ( మన వార్త ప్రతినిధి)** కలెక్టర్ గా హరిత బాధ్యతలు స్వీకరించగా, ఎస్పీ మహేష్ బి గితే సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి




**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 29 ( మన వార్త ప్రతినిధి )** ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అన్నిహౌజిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు . సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లికలెక్టర్ హరిత, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, రాష్ట్రంలోహౌ ఎంపిటిసి, జడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్, పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్ సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని సూచించారు. సమావేశంలోహౌఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్,జడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీపీఓ షర్ఫుద్దీన్, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. లియజేశారు.

## వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్త శ్వేత...



**చిన్న శంకరంపేటసెప్టెంబర్ 29( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం కోరివిపల్లి గ్రామంలో జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త శ్వేత వరి పంటలను పరిశీలించారు, పంటలో ఎటువంటి చీడపీడలు లేకుండా నాణ్యతగా ఉన్నాయని రైతులకు నాణ్యమైన విత్తనాన్ని అందిస్తామని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీ ప్రవీణ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్యామ్, మధులిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ దిశా నిర్దేశంలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకం



**కోదాడ సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి)** సభ్యుల క్రియాశీలక భాగస్వామ్యంతోనే విశ్రాంత ఉద్యోగ సంఘం బలోపేతం అయిందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం యూనిట్ జనరల్ బాడీ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డిఏలు హెల్త్ కార్డులు పి ఆర్ సి ని వెంటనే మంజూరు చేయాలన్నారు. పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదని పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు అన్నారు. ఈ సందర్భంగా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం గత ఏడాదికాలంగా చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికను సభ్యులు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, విద్యాసాగర్ రావు, హనుమారెడ్డి, అమృత రెడ్డి, గడ్డం నరసయ్య,ఖలీల్ అహ్మద్, ఇక్బాల్, వీరారెడ్డి, హమీద్ ఖాన్, వరప్రసాద్, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**కోదాడ సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి)** కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, నయా నగర్, జ్యోతి అపార్ట్మెంట్ వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ సరస్వతి దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, నయా నగర్ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమాజంలో శాంతి స్థాపనకు మీడియా పాత్ర కీలకం..

**- బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నేషనల్ మీడియా కాన్ఫరెన్స్**

**హుజురాబాద్,సెప్టెంబర్29( మన వార్త ప్రతినిధి):** అబూ రోడ్(రాజస్థాన్) సమాజంలో శాంతి స్థాపనకు, ఐక్యత, విశ్వాసాన్ని పెంపొందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని రాజస్థాన్ గవర్నర్ హరిభావు బాగడే పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ ఆధ్వర్యంలో మౌంట్ అబులోని అబు రోడ్లో జరిగిన నేషనల్ మీడియా కాన్ఫరెన్స్-25కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాన్ఫరెన్స్ను ప్రారంభించి ప్రసంగించారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ కాన్ఫరెన్స్లో దేశ నలుమూలల నుంచి వచ్చిన 500 మందికి పైగా జర్నలిస్టులు, పత్రికల సంపాదకులు, ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, డిజిటల్ మీడియా వారు పాల్గొన్నారు. బ్రహ్మకుమారీస్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ బీకే మోహిని మాట్లాడుతూ శాంతి మన సహజ ధర్మమని చెప్పారు. జ్ఞానవ్యాప్తిలో, సమాజం సామరస్యం, ఆనందరం వెల్లివిరిసేలా చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని వెల్లడించారు. భోపాల్ మఖన్లాల్ చతుర్వేది నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జర్నలిజం హెడ్ ప్రొఫెసర్ సంజయ్ ద్వివేది మాట్లాడుతూ మీడియాను దేశ కండ్లుగా అభివర్ణించారు. జర్నలిస్టులుగా ప్రతిరోజూ మీరు భారతీయ చరిత్రను రాస్తున్నారన్నారు. బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ చైర్పర్సన్ బీకే కరుణాబాయి మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్ పబ్లిసిటీ కోసం నిర్వహించింది కాదని, ప్రతి ఒక్కరిలో సంతోషం, శాంతి పెంపొందేలా, ఆ అనుభూతి కలిగేందుకు ఉద్దేశించి నిర్వహించినదని వెల్లడించారు. 'శాంతి, ఐక్యత, నమ్మకం' మానవ సమాజంలో పెంపొందేలా చేయడమే కాన్ఫరెన్స్ థీమ్ అని మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బీకే సరళ చెప్పారు. ఈ కాన్ఫరెన్స్కు బ్రహ్మకుమారీస్ జైపూర్ జోనల్ కోఆర్డినేటర్ చంద్రకళ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ నుండి హాజరైన కుడుతాడి బాపురావు మాట్లాడుతూ...ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రతిఒక్కరూ తమ ప్లాట్ఫాం వేదికగా రాస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఫేక్ న్యూస్, నెగెటివిటీ ట్రోలింగ్కు తావు లేకుండా కంటెంట్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కరుణాకర్, రవీందర్ పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి



**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని...**

**హనుమకొండ సెప్టెంబర్ 29(మనవార్త ప్రతినిధి):** ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదినిహౌహౌ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోహౌఎంపిటిసి, జడ్పిటిసి ,గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. రెండు విడతలలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్, పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్, సరిపోయేంత మెటీరియల్ అన్నీ సరిగా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో జిల్లాలోని ఆరు మండలాల్లో 67 ఎంపీటీసీ స్థానాలకు,రెండో విడతలో మిగతా 6 మండలాల్లో 62 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని,ఎన్నికల విధులకు సంబంధించి రెండు దఫాలుగా ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ,డిఆర్డిఓ మేన శ్రీను,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్,జిల్లా పరిషత్ సీఈవో రవి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సందర్భంగా స్వయంగా బతుకమ్మ ను హాసన్పర్తి
# పెద్ద చెరువులో నిమర్జనం చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**హసన్ పర్తి సెప్టెంబర్ 29(మనవార్త ప్రతినిధి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హాసన్పర్తి చిన్నగి చెరువు మరియు పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆడ బిడ్డలందరితో కలిసి ఆడి పాడిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తొలుత అసంపర్తి నాయకులు ఎమ్మెల్యే నాగరాజుని శాలువాతో సత్కరించి బతుకమ్మ సంబరాలకు ఘన స్వాగతం పలికారు.అనంతరం విగ్నేశ్వర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప పండుగ. సద్దుల బతుకమ్మ రోజు ప్రతి ఇంటిలో ఆడపిల్లలు, మహిళలు పూలతో బతుకమ్మను అలంకరించి గానాలు పాడుతూ, ఆడిపాడుతూ సంబరాలు చేసుకోవడం మన సంప్రదాయాన్ని, ఐక్యతను మరింత బలపరుస్తుంది. ఈ పండుగ సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడమే కాకుండా, ప్రకృతితో మన అనుబంధాన్ని కూడా గుర్తు చేస్తుంది.ప్రజలందరికీ ఈ సద్దుల బతుకమ్మ శాంతి, సౌఖ్యం,ఐశ్వర్యం,ఆనందం తీసుకురావాలని కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీసం సురేందర్ రెడ్డి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## నాచారం వాల్యూ జోన్ హైపర్ మార్ట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 29, మనవార్త** సద్దుల బతుకమ్మ వేడుకలను ను నాచారం వాల్యూ జోన్ హైపర్ మార్ట్ ఆధ్వర్యంలో మహిళ ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. నాచారం వాల్యూజోన్ హైపర్ మార్ట్ వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనీ బతుకమ్మ పండుగను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బతుకమ్మ మహిళల పండుగ అంతేకాకుండా ఆనవాయితీగా నిర్వహిస్తున్న పండగ. ప్రతినిత్యము మనము పూలతో దేవున్ని పూజిస్తాం, కానీ బతుకమ్మ పండుగ రోజు పూలనే పూజిస్తాము. ఈ బతుకమ్మ పండగ తెలంగాణ ఉనికిని అస్తిత్వాన్ని చాటే పండుగగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్యూజోన్ హైపర్ మార్ట్ యాజమాన్యం, స్టోర్ మేనేజర్ రాజేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**గజ్వేల్ సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో సోమవారం బతుకమ్మ పండుగ సంబరాలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి మాట్లాడుతూ, అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణలో అత్యంత వైభవంగా నిర్వహించే, పండుగలు బతుకమ్మ పండుగ ఒకటి అని, ప్రపంచంలో పువ్వులతో దేవతలను పూజిస్తే తెలంగాణలో పువ్వులనే దేవతలుగా పూజించే గొప్ప సాంప్రదాయం ఉన్నదని అన్నారు.

## బతుకమ్మ ఎత్తుకున్న టీ ఆర్ ఎస్ నాయకుడు



**కొడిమ్యాల, సెప్టెంబర్ 29, మన వార్త.**
కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావ్ పేట గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.టీ ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఎంఢ్రి కాయల శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మను ఎత్తి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ముందుగా గ్రామ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.సంప్రదాయ పద్ధతి లో ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ వేడుకలు హిమ్మత్ రావ్ పేట గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో మాత్రమే నిర్వహించే గొప్ప పండగని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయానికి తగిన విధంగా పూల పండగ బతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో ఆడి పూలతో అలంకరించి, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలసి బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవడం చాలా సంతోషం అని పేర్కొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**హసన్ పర్తి సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సూదన్ పల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి బతుకమ్మ పాటలతో ఆటలాడారు, స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రభావతి బతుకమ్మ నిమజ్జనంనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేశారు, స్థానిక సిబ్బందితో బతుకమ్మ నిమజ్జన పరిసరాలను పర్యవేక్షించారు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నదని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి, బతుకమ్మ నిమజ్జనం తర్వాత మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు, బతుకమ్మలతో మహిళలను చెరువులో వేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

# గొల్లగూడెం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా



**–మహిళల ఉత్సాహంతో సాంప్రదాయబద్ధంగా వేడుకలు..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం, గొల్లగూడెం గ్రామం :గొల్లగూడెం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాలు గ్రామ మహిళల ఉత్సాహంతో ఘనంగా జరిగాయి. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను గ్రామంలోని యువతులు, మహిళలు పెద్ద ఎత్తున సమీకరించి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారుల నుండి పెద్దవారివరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని వేడుకలను మరింత వైభవంగా మార్చారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే అద్భుతమైన పండుగ అని పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఉల్లాసభరితమైన వాతావరణం నెలకొంది.

## చేగుంటలో హనుమాన్ దేవాలయం వద్ద ఘనంగా అటుకుల బతుకమ్మ సంబరాలు



**చేగుంట సెప్టెంబర్ 29( మన వార్త ప్రతినిధి )**
చేగుంట మండల కేంద్రంలో స్థానిక హనుమాన్ గుడి వద్ద తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు రూపం అంటూ ఈరోజు అటుకుల బతకమ్మ సంబరాలు నిర్వహించారు.సోమవారం రోజున బతకమ్మలను పేర్చి వాటి ముందు నువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలపి నైవేద్యంగా బతకమ్మకు సమర్పించి అందరికి శాంతి అబివృద్ధి ప్రసాదించాలని వేడు కుంటూ బతకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.అనంతరం చేగుంట ఊర చెరువు దగ్గరలో ఉన్న ఎన్ హెచ్ 44 రహదారి పైన ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి,ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి, పోలీస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ కంట్రోల్ చేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కుంకుమార్చన



**గజ్వేల్ సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ గ్రామంలో గౌడ సంఘం వారు నెలకొల్పిన శ్రీ రేణుకా మాత దేవాలయంలో సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా ఆలయ పురోహితుడు జితేందర్ శర్మ ఆధ్వర్యంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ మహిళా మణులచే శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండారెడ్డిపల్లిలో గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు




**మన వార్త, కోహెడ సెప్టెంబర్ 29**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీక అయినా బతుకమ్మ పండుగ వేడుకలను మహిళా మణులు ఆనందంగా జరుపుకున్నారు.మహిళలు ఉదయాన్నే లేచి తీరొక్క పూలతో బతుకమ్మ నీ పేర్చి, బతుకమ్మ వేడుకలలో చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు ఐదు రకాలు నైవేద్యాలు తయారుచేసి బతుకమ్మకు సమర్పించి,మహిళలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... చిత్తూ చిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ అని బతుకమ్మ పాటలు పాడుతూ సాంప్రదాయంగా నృత్యం చేస్తూ సంతోషంగా జరుపుకున్నారు.గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలను చేత భట్టుకొని పూలతో చేసిన బతుకమ్మలను ఆడిన అనంతరం బతుకమ్మలను నిమర్జనం చేశారు.

# చిన్నారి ప్రాణాన్ని కాపాడిన హనుమకొండ ఎస్సై కిశోర్




**హన్మకొండ సెప్టెంబర్ 29(మనవార్త ప్రతినిధి):**ఫిట్స్ వచ్చి అపస్మారక స్థితికి చేరిన ఏడాది వయస్సు గల చిన్నారిని సకాలంలో ఆసుపత్రికి తరలించిన హన్మకొండ పోలీసులు ఔదార్యాన్ని చాటుకున్నారు పద్మాక్షి గుట్ట వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో భారీగా జన సందోహం కావడంతో ఓ చిన్నారి ఫిట్స్ వచ్చి అస్వస్థకు గురి కావడంతో అక్కడే విధుల్లో ఉన్న ఎస్సై కిషోర్, కానిస్టేబుల్ రమణాకర్ స్పందించి చిన్నారిని ప్రథమ చికిత్స చేసి తమ బైక్‌పై సమీపంలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు.

## కాకతీయ కాలనీ ఫేజ్ 2 లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 29,మనవార్త** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రెండవ డివిజన్ లోని చెంగిచెర్ల కాకతీయ కాలనీ పేజ్ టూ కాలనీ మహిళలందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి, తీరోక్క పూలను పూజిస్తూ బతుకమ్మను తయారుచేసి సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని చాటే పండుగ బతుకమ్మ పండుగ కాబట్టి పిల్లలు, మహిళలు అందరూ కలిసి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పలు రకాల బతుకమ్మ పాటలతో, కోలాటాలతో కోలాహలంగా హెూరెత్తిస్తూ, బతుకమ్మల చుట్టూ ఆడి పాడారు. అనంతరం మహిళలందరూ ఒకరిని ఒకరు వాయినాలు ఇచ్చుకుంటూ, బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో కాలనీలో ఉన్న మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ నగర్ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ సంబరాలు




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 29, మనవార్త** కురుమ నగర్ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మహిళలు తీరోక్క పూలతో బతుకమ్మను తయారు చేసి సాముహికంగా పూజలు చేయడమే కాకుండా ఆటపాటలతో సందడి చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో బంగారం మైసమ్మ దేవాలయ ప్రాంగణమంతా సుగంధ పరిమళాలతో వికసించింది. ఈ కార్యక్రమంలో కాలనీ వ్యవస్థాపకులు, ఆలయ చైర్మన్ నోముల మైసయ్య, కొలుపుల ఆంజనేయులు, రమేష్, జోగు రాములు, భద్రయ్య, చేవెళ్లి ఆంజనేయులు, సజనపు సోమయ్య, కామెడీ శ్రీశైలం, నరసింహ, రాజు, కాలనీ మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**మల్యాల, సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి)** ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు సోమవారం మల్యాల మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు తీరొక్క పువ్వుతో అందమైన బతకమ్మలను పేర్చి, సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తించారు. అనంతరం డప్పుచప్పులతో మహిళలంతా బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

# గ్రూప్1 సాధించడానికి కృషి,పట్టుదల ముఖ్యం



**-228 వ ర్యాంక్ సాధించిన వంగ అక్షయ్ కుమార్ రెడ్డి...**

**-డీఎస్పీ గా నియామకం...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 29, మనవార్త.** పట్టుదలతో చదివితే సాధించలేని ఏది లేదని గ్రూప్ 1 పోటీ పరీక్షలకు పోటీ పడి 228 వ ర్యాంక్ సాధించి డీఎస్పీ గా నియమితులు అయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావు పేట మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన అక్షయ్ కుమార్ రెడ్డి కుటుంబం జగద్గిరిగుట్ట ఆల్విన్ కాలనీలో నివాసం ఉంటున్నారు. అక్షయ్ కుమార్ రెడ్డి చిన్నతనం నుండి ఇక్కడే చదివాడు. సీఏ, ఎం.ఎ ఎకనామిక్స్ పూర్తి చేసి సివిల్స్ కి ప్రిపేర్ అయ్యాడు. సివిల్ సర్వీసెస్ కి ప్రిపేర్ అయ్యాడు. అలా అవుతూనే గ్రూప్1 రాశాడు. ఏడు సంవత్సరాల క్రితం గుండె పోటుతో తన తండ్రి మరణించాడు. అయినప్పటికీ కృంగి పోకుండా తన తల్లి రేణుక ఇచ్చిన ప్రోత్సాహంతో పట్టుదలతో చదివి గ్రూప్1 ద్వారా డీఎస్పీ ఉద్యోగం సాధించాడు. కృషి,పట్టుదలతో ప్రణాళికా బద్ధంగా చదివితే ప్రతి ఒక్కరూ అనుకున్న లక్ష్యానికి చేరుకుంటారని అక్షయ్ కుమత్ రెడ్డి చెబుతున్నాడు. తన్న తల్లి తనకోసం పడ్డ కష్టమే తాను సాధించిన ఉద్యోగం అని చెబుతున్నాడు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నప్రణవ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 29( మన వార్త ప్రతినిధి):** ప్రపంచంలో పూలను దైవంగా భావించి తొమ్మిది రోజులు దైవంగా కొలుచుకొని మళ్ళీ అదే పూలను ప్రకృతి ఒడిలోకి పంపించే గొప్ప పండుగ బతుకమ్మ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోనీ అన్ని మండలాల్లో ఆయన పర్యటించారు.మహిళలతో బతుకమ్మ ఆడుతూ వారికి ఉత్సాహాన్ని కలిగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సేవ చేస్తూ మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతుందని,ఆ దుర్గామాత ఆశీర్వాదం వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...




**జమ్మికుంట, సెప్టెంబర్ 29( మన వార్త ప్రతినిధి):** దేవీ నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో ఘనంగా జరుగుతున్నాయి.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట పట్టణంలోని 24 వ వార్డు గణేష్ నగర్ లో రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాగూర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోలకాని రాజు, ఆకుల రాజేందర్, మోతే స్వామి, కైలాస్కోటి గణేష్, ఠాకూర్ దేవా, ఠాకూర్ సచిన్ పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న వెంకట్..



**జమ్మికుంట, సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో టీ పి సీ సీ ఉపాధ్యక్షుడు,ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ పాల్గొన్నారు.ప్రకృతిలో పుట్టి తొమ్మిది రోజులు పూజలు అందులోని మళ్ళీ ప్రకృతి ఒడిలోకి పంపించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం సంతోషమని అన్నారు.మహిళలతో ఆడి సంతోషాన్ని పంచుకున్నారు.ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని డిగ్రీ కళాశాల మైదానం, మోత్కులగూడెం నాయిని చెరువు, కొత్తపల్లి లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు.ఆడపడుచులు అందరూ ఒక్కచోట చేరి పువ్వులను పూజిస్తూ ఆడే పండగ బతుకమ్మ పండగ అని చెప్పారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వర రావు,సొసైటీ చైర్మన్ పోనగంటి సంపత్, మాజి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి



**జమ్మికుంట, సెప్టెంబర్ 29( మన వార్త ప్రతినిధి):** సద్దుల బతుకమ్మ వేడుకలు జమ్మికుంట పట్టణం తోపాటు మండలంలో ఘనంగా జరిగాయి.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక కాగా, ప్రకృతిని ఆరాధిస్తూ, అనుబంధాలను గుర్తుచేస్తూ సాగే పూల ఉత్సవం ఆడపడుచులు సద్దుల బతుకమ్మ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. పితృ అమావాస్య నుండి ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు కొనసాగి, సద్దుల బతుకమ్మతో వేడుకలు సోమవారంతో ముగిశాయి. తొమ్మిది రోజులపాటు మహిళలు ప్రకృతిలో దొరికే రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడి పాడి, అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజిస్తూ. అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకునే పండుగ గా నిలుస్తుండగా ఉత్సవాలలో బతుకమ్మ వేడుకలకు మహిళలు భారీగా హాజరయ్యారు.ఉదయాన్నే తంగేడు, రాచగుమ్మడి, గోరింట, కట్ల, సీతమ్మ జెడలు, గులాబీలు, మందారాలు వంటి వివిధ రకాల పూలతో మహిళలు, బతుకమ్మలను అందంగా పేర్చారు. మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలను ఒకచోట పెట్టి బతుకమ్మ ఆడి పాడారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ





బతుకమ్మ పాటలతో ఆడి పాడారు.అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.నిమర్జనం అనంతరం ఇస్తినమ్మ వాయనయం, పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ మహిళలు వాయనాలు ఇచ్చి పుచున్నారు.మున్సిపల్ పరిధిలోని డిగ్రీ కళాశాల మైదానం, నాయిని చెరువు వద్ద,కొత్తపల్లి లో బతుకమ్మ ఆడుకోవడానికి మున్సిపల్ అధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.బతుకమ్మ ఆడే ప్రదేశాల వద్ద ఏలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఖాళీ కడుపుతో ఈ నీరు గ్లాసుడు తాగితే



ఉదయం పూట మంచి ప్రారంభం మిమ్మల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. అందుకే ఉదయం పూట ఏమి తింటారు, ఏమి తాగుతారో వంటివి చాలా ముఖ్యం. వీలైతే ప్రతి ఉదయం ఆరోగ్యకరమైన పానీయాలతో ప్రారంభించడం మంచిది. ఉదయం పూట మంచి ప్రారంభం మిమ్మల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. అందుకే ఉదయం పూట ఏమి తింటారు, ఏమి తాగుతారో వంటివి చాలా ముఖ్యం. వీలైతే ప్రతి ఉదయం ఆరోగ్యకరమైన పానీయాలతో ప్రారంభించడం మంచిది. తులసి ఆకులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి అనేక ఆరోగ్య సమస్యలను నయం చేయడంలో భలేగా పనిచేస్తాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో తులసి ఆకుల నీటిని తాగితే ఒంట్లో సమస్యలన్నీ పరారవుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో తులసి ఆకుల నీటిని తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. చర్మ పరిస్థితి కూడా మెరుగుపడుతుంది. తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు అధికంగా ఉన్నాయి. ఇవి శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి. మీకు ఏవైనా చర్మ సమస్యలు ఉంటే, తులసి ఆకులతో తయారుచేసిన టీ లేదా కషాయం తాగడం మంచిది. ఇది వాటిని త్వరిత గతంగా తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మొటిమలను వదిలించుకోవడానికి కూడా సహాయపడుతుంది.


# పసుపు నీరు లేదా పసుపు పాలు..

**ఆరోగ్యానికి ఏది మంచిది..**



పసుపు పాలు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని అందరికీ తెలిసిన విషయమే. ఇది మన తాతల నాటి నుంచి అందరూ పాటిస్తున్న చిట్కా. తాజాగా పలు నీళ్లను కూడా చాలా మంది తాగుతున్నారు. ఈ మధ్య ఇది ట్రెండ్‌గా మారింది. సోషల్ మీడియాలో ఎక్కడ చూసి దీని గురించే ప్రస్తావణ. అయితే ఈ రెండింటిలో ఏది తాగడం ఉత్తమం. పసుపు అనేది స్వయంగా యాంటీబయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా దీనిలో అనేక పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల దీనిని పాలు లేదా నీటిలో దేనిలో కలిపి తాగిన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ రెండు పదార్థాలతో పసుపును కలలి తాగడం వల్ల శరీరంపై భిన్నమైన ప్రభావాలు ఉంటాయి. ఉదాహరణకు, మనం బరువు తగ్గాలనుకుంటే లేదా శరీరాన్ని నిర్విషీకరణ చేయాలనుకుంటే, పసుపును నీటితో తీసుకోవాలి. మీరు పాలతో పసుపు తీసుకున్నప్పుడు, అది వెంటనే శరీరంలోకి శోషించబడుతుంది ఎందుకంటే దీనిని పాలతో కలిపినప్పుడు, ఇది కాల్షియంను అందిస్తుంది. ఇది మన ఎముకలను బలంగా ఉంచడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు దీన్ని మీ సాధారణ ఆహారంలో చేర్చుకోవాలనుకుంటే, పాలతో తీసుకోండి. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అలాగే జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లోని సమాచారం ప్రకారం.. పసుపు మీ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పసుపులో కర్కుమిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది వృద్ధాప్యం, ఊబకాయంతో సంబంధం ఉన్న గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి దోహదపడుతుంది. అలాగే ఇది మెదడు కణాల అభివృద్ధిని పెంచడానికి సహాయపడుతుంది. పసుపు వాపును కూడా నివారిస్తుంది. అంతేకాకుండా ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది. కర్కుమిన్ సప్లిమెంట్లు కీళ్ల వ్యాధి అయిన ఆర్థరైటిస్ ఉన్న రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటాయి. శరీర డిటాక్స్ చేసుకోవడం లేదా బరువు తగ్గాలనుకునే వారికి పసుపు నీరు మంచి ఎంపిక. దీన్ని మీరు మీ ఆహారంలో చేర్చుకోవాలనుకుంటే, ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం మంచిది. పచ్చి పసుపు ముక్కలను కోసి రాత్రంతా నీటిలో నానబెట్టడం లేదా పచ్చి పసుపును తురుము నీటిలో వేసి బాగా మరిగించి, గోరువెచ్చగా త్రాగడం మంచిది. మీరు రుబ్బిన పసుపును ఉపయోగించాలనుకుంటే, ఇంట్లో పసుపు ముద్దలను రుబ్బుకోవడం మంచిది. మీరు పసుపును పాలలో వేసుకొని తాగాలనుకుంటే.. పసుపును ఇంట్లోనే తయారు చేసుకోవడానికి ప్రయత్నించండి లేదా పేరున్న బ్రాండ్‌ను కొనండి. ఎందుకంటే బయట చాలా రకాల పసుపులు కల్తీగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు రావచ్చు.

## విలనిజాన్ని తిరగరాసే శికంజా మాలిక్



చాలా కాలం తరువాత అగ్రకథానాయకుడు మోహన్‌బాబు మరోసారి పవర్‌ఫుల్ ప్రతినాయకుడిగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. హీరో నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తరువాత వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రమిది. ఇందులో 'జడల్' క్యారెక్టర్‌లో ఇప్పటివరకు కనిపించని తీరులో నాని కనిపించనుండగా, పవర్‌ఫుల్ విలన్ శికంజ మాలిక్‌గా మోహన్‌బాబు నటిస్తున్నట్లు మేకర్స్ శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా శికంజ మాలిక్‌గా మోహన్‌బాబు లుక్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.'శికంజ మాలిక్.. బ్రూటల్, మ్యాడ్ మ్యాన్, స్వాగ్, స్టైల్, యూనిక్.. అతడు విలనిజాన్ని పునర్ నిర్వచించడానికే కాదు, పూర్తిగా తిరగరాసేందుకు వస్తున్నాడు' అంటూ పోస్టర్స్‌లో మేకర్స్ పేర్కొన్నారు. 'షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్‌గా ఉన్న ఇంటెన్స్ లుక్, అలాగే రెట్రో అవతార్‌లో సిగార్ కాలుస్తూ భుజంమీద గన్ పెట్టుకొని స్వాగ్‌తో నడుచుకుంటూ వస్తున్నట్లు ప్రజెంట్ చేసి లుక్స్ అద్భుతమైన రెస్పాన్స్‌తో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవర్, ఇంటెన్సిటీ, స్టైల్‌తో క్రాఫ్ట్ చేసిన ఈ పాత్రలో మోహన్‌బాబు ప్రత్యేకతైన పంచ్ డైలాగ్స్, మేనరిజమ్స్ ఫ్యాన్స్‌కి పండగలా ఉండబోతున్నాయి. 'డైలాగ్ కింగ్' ఇమేజ్‌కు తగిన విధంగా ఆయన మెస్మరైజ్ చేయబోతున్నారు. ఈ పాత్ర విన్న వెంటనే మోహన్‌బాబుని అద్భుతంగా ఆకట్టుకుంది, వెంటనే అంగీకరించారు.

## కామెడీ చేయడం ఎంత కష్టమో



కోలీవుడ్ యంగ్ బ్యూటీ కయాదు లోహర్ ఇటీవల 'డ్రాగన్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం తెలుగు, తమిళ, మలయాళంలో వరుస ప్రాజెక్ట్స్ సొంతం చేసుకుంటూ క్రేజీ బ్యూటీగా మారిపోయింది. త్వరలో ఈ అమ్మడు టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం కాబోతుంది. విశ్వక్ సేన్, అనుదీప్ కాంబోలో రాబోతున్న 'ఫంకీ' చిత్రంలో నటిస్తోంది. ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కయాదు లోహర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. "ప్రజెంట్ నేను అనుదీప్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాను. ఈ మూవీ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుంది. అయితే ఈ సినిమా డైలాగ్స్ అన్ని షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతి ఐదు నిమిషాలకు వచ్చే సీన్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. కామెడీ చేయడం ఎంత కష్టమో ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. దానికి భాష కూడా ముఖ్యమే. భాష తెలిసినప్పుడే దాని అర్థమెంటో తెలుస్తుంది. కామెడీ కూడా సహజంగానే వస్తుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పనిగా భావిస్తా. చూసేటప్పుడు తేలికగా ఉన్నా.. షూటింగ్ సమయంలో చాలా కష్టంగా అనిపిస్తుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరిగ్గా వచ్చేలా చూసుకోవాలి. అనుదీప్ గారు స్క్రిప్ట్‌పై ఆధారపడకుండానే చాలా డైలాగ్స్ రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే.. మళ్లీ ఐదు నిమిషాల తర్వాత ఓ డైలాగ్ వస్తుంటుంది. నా భాష అస్సామీలో చేస్తే అంత కష్టంగా అనిపించదు.. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం" అని చెప్పుకొచ్చింది. ఇక ఈ అమ్మడు 'ఫంకీ' గురించే చెప్పిందని అంతా చర్చించుకుంటున్నారు. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగిపోయింది.

## ఏసీసీ చీఫ్ వింత ప్రవర్తన..



**కప్ ఇవ్వకుండా తీసుకెళ్లిన మొహ్సిన్ నఖ్వీ**


ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ లో భారత జట్టు విజయం సాధించిన విషయం తెలిసిందే. మ్యాచ్ అనంతరం ప్రెజెంటేషన్ సెర్మనీ సమయంలో వింత సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ గా పాకిస్తాన్ కు చెందిన మొహ్సిన్ నఖ్వీ ఉండటంతో భారత జట్టు ఆసియా కప్ ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించింది. అయితే భారత బౌలింగ్ కోచ్ అయిన మోర్నీ మోర్కెల్ ఈ ట్రోఫిని తీసుకొని భారత జట్టుకు ఇవ్వాల్సి ఉండగా.. ఎసిసి చీఫ్ మొహ్సిన్ నఖ్వీ ప్రవర్తన అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. అతను భారత జట్టు ట్రోఫీని తీసుకోవడానికి నిరాకరించింది అని ప్రకటించగానే.. తన సొంత హోటల్ గదిలోకి ఆసియా కప్ ట్రోఫితో పాటు ప్లేయర్లకు ఇవ్వాల్సిన ఇతర పతకాలను తీసుకెళ్లాడు. దీంతో అంతా ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు.ఎసిసి చీఫ్ వింత ప్రవర్తనపై స్పందించిన బీసీసీఐ నవంబర్‌లో జరిగే తదుపరి ఐసీసీ సమావేశంలో బీసీసీఐ "చాలా తీవ్ర నిరసన" వ్యక్తం చేసేందుకు సిద్ధం అయినట్లు తెలిపింది. ఇదే ఘటనపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ, "భారతదేశం ఒక దేశం తో యుద్ధం చేస్తోంది. ఆ దేశానికి చెందిన నాయకుడు మాకు ట్రోఫీని అప్పగించాల్సి ఉంది. మన దేశంపై యుద్ధం చేస్తున్న దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి నుండి మేము ఆసియా ట్రోఫీ ని అంగీకరించలేము. కాబట్టి మేము ఆ ట్రోఫీని తీసుకోవడానికి నిరాకరించాము. కానీ ఆ పెద్దమనిషి మన దేశానికి ఇవ్వాల్సిన ట్రోఫీని, పతకాలను తన సొంత హోటల్ గదికి తీసుకువెళతాడని దీని అర్థం కాదు. అది పూర్తిగా ఊహించనిది. అతను వీలైనంత త్వరగా ట్రోఫీని భారతదేశానికి తిరిగి పంపుతాడు. ఇది కొంత నైతికతను పునరుద్ధరిస్తుంది. నేటి బహుమతి పంపిణీ కార్యక్రమంలో పెద్దమనిషి ప్రవర్తనకు వ్యతిరేకంగా మేము చాలా బలమైన నిరసనను తెలియజేయబోతున్నాము" అని దేవజిత్ సైకియా మీడియాతో చెప్పుకొచ్చారు.

## ఆసియా కప్ ట్రోఫీని తిరస్కరించిన టీమిండియా



ఆసియా కప్ విజేతగా టీమిండియా నిలిచింది. ఫైనల్‌లో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. చివరి వరకూ ఉత్కంఠభరితంగా సాగిన టైటిల్ పోరులో భారత్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ చేజింగ్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి భారత్‌కు విజయాన్ని కట్టబెట్టాడు. దీంతో టీమిండియా 9వ సారి ఆసియా కప్ విజేతగా నిలిచింది. మ్యాచ్ అనంతరం అవార్డు ప్రెజెంటేషన్ నాటకీయంగా సాగింది. ఆసియా కప్ ట్రోఫీ తీసుకోవడానికి టీమిండియా నిరాకరించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత దాదాపు గంటకుపైగా తర్వాత ప్రెజెంటేషన్ సెర్మనీ ప్రారంభమైంది. భారత జట్టు ట్రోఫీ తీసుకోదని ముందు నుంచే వార్తలు వచ్చాయి. పాక్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీనే ఆసియన్ క్రికెట్ కౌన్సిల్‌కు ప్రెసిడెంట్‌గా ఉండటమే అందుకు కారణం. ఆయన చేతుల మీద ట్రోఫీ అందుకోవడానికి భారత జట్టు ముందుకు రాలేదు. 'ఈ రోజు రాత్రి టీమిండియా తమ అవార్డులను తీసుకోవడం లేదని ఏసీసీ నుంచి నాకు సమాచారం అందింది. కాబట్టి, అవార్డు ప్రెజెంటేషన్ ముగిసింది.'అని ప్రెజెంటర్ సిమోన్ డౌల్ తెలిపారు. ట్రోఫీ లేకుండానే భారత ప్లేయర్లు సంబరాలు చేసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్‌తో ఆడొద్దని డిమాండ్ వ్యక్తమైన విషయం తెలిసిందే. అయితే, ఐసీసీ, ఏసీసీ నిబంధలను గౌరవించి భారత జట్టు టోర్నీలో పాల్గొంది. పాక్‌తో మ్యాచ్‌ల్లో ఆడమా?గెలిచామా? అన్నట్టే టీమిండియా ప్లేయర్లు వ్యవహరించారు. ఆ జట్టుతో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ పాక్ ప్లేయర్లకు భారత ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. టాస్ సమయంలో, మ్యాచ్ ముగిసిన తర్వాత కరచాలనం చేయలేదు. షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం చర్చనీయాంశమైందో తెలిసిందే. ఈ చర్యతో భారత జట్టు పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు మద్దతుగా ఉంటామనే సందేశాన్ని ఇచ్చింది. ఇప్పుడు మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత జట్టు ట్రోఫీని కూడా తీసుకోలేదు.

## పాకిస్థాన్‌కు బుమ్రా అదిరిపోయే కౌంటర్



**రవూఫ్ వికెట్ తీసి మరీ**

ఆసియా కప్ 2025 టోర్నమెంట్ లో భాగంగా ఇవాళ టీమ్ ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య ఫైనల్ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్లో టీమిండియా అద్భుతంగా బౌలింగ్ చేసి..పాకిస్తాన్ బ్యాటర్లను కట్టడి చేసింది. భారీ స్కోర్ చేస్తుందనుకున్న పాకిస్తాన్ ను... 146 పరుగుల కి కట్టడి చేసింది టీమిండియా. 19.1 ఓవర్లు ఆడిన పాకిస్తాన్... 146 పరుగులకు ఆల్ అవుట్ అయింది. అయితే ఈ మ్యాచ్ లో రెండు వికెట్లు తీసిన బుమ్రా... హరీస్ రవూఫ్ ను పెవీలియన్ కు పంపించాడు. అద్భుతమైన యార్కర్ వేసి హరీస్ రవూఫ్ వికెట్ తీశాడు బుమ్రా. అయితే వికెట్ తీసిన తర్వాత పాకిస్తాన్ జెట్స్ కింద పడిపోయాయి.. అన్నట్లుగా సైగలు చేసి బుమ్రా అందరికీ షాక్ ఇచ్చాడు. దీంతో సైలెంట్ గా రవూఫ్ వెళ్లిపోయాడు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. సూపర్ ఫోర్ మ్యాచ్ లో ఇండియా జెట్స్ పై రవూఫ్ కూడా వెకిలీగా వ్యవహరించాడు. అందుకే బుమ్రా కౌంటర్ ఇచ్చాడు. ఇది ఇలా ఉండగా.. 147 పరుగులు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టీమిండియా కూడా బ్యాటింగ్ లో తడబడుతోంది. ఈ మ్యాచ్ లో ఇప్పటికే 3 వికెట్లు కోల్పోయిన టీమిండియా పోరాడుతోంది. 20 పరుగులకే సూర్య, అభిషేక్ , గిల్ వికెట్లు కోల్పోయింది టీమిండియా.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com